కర్నూలు | నంద్యాల
వార్త
1 జనవరి 2023 ఆదివారం పేజీలు 4

# నేర నివారణ ప్రధాన లక్ష్యం..

: నిత్య గస్తీకి 22 పోలీసు వాహనాల ప్రారంభం..
: కర్నూలు నగరం పై నిఘా కవచం..



**కర్నూలు క్రైమ్, డిసెంబర్, 31, ప్రభాతవార్త :** 2023 నూతన సంవత్సరంలో కర్నూలు నగరాన్ని పూర్తి సేఫ్ సిటిగా మార్చేందుకు గట్టి చర్యలు చేపట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర శనివారం రాత్రి గస్తీ వాహనాలను ఎస్పీ జెండా ఊపి ప్రార ంభించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో రాత్రి సమయంలో పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలతో డిజిపి ఆదేశాల మేరకు కర్నూలు పట్టణాన్ని ఉన్నత స్థాయి పోలీసుసంరక్షణలో ప్రవేశా ఎట్టేందుకు ఈకార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. రాత్రి గస్తీ బీట్ పాయింట్స్ 102 నుండి 335 కు పెంచామన్నారు. 7 సెక్టార్ లలో 22 చిన్న చిన్న సబ్ రూట్స్‌గా విభజించడం జరిగిందన్నారు. డిఎస్పీ స్థాయి అధికారులు రాత్రి గస్తిని పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. రాత్రి 7 నుండి ఉదయం 5 వరకు ప్రత్యేక గస్తీ నిర్వహించబడుతుందన్నారు. ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తూ అసాంఘిక కార్యకలపాలకు అడ్డుకట్ట పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి ప్రసాద్ కర్నూలు డిఎస్పీ మహేష్ మరియు సిఐలు తబ్రేజ్ శంకరయ్య శ్రీనివాసులు శ్రీనివాస రెడ్డి తిమ్మారెడ్డి ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి కుమారిడికి..
# పలువురు ప్రముఖులు నివాళి




**జూపాడుబంగ్లా, డిసెంబర్ 31. ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డికి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం చంద్రమౌళిరెడ్డి (సంతాప సభ)వైకుంఠ సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి, బిసి సంక్షేమశాఖ మంత్రి, సి.వేణుగోపాల్‌రెడ్డిలు చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాలర్పించారు. అదే విధంగా తెలంగాణ ఐజి రవికుమార్, రాజ్యసభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి పోచా బ్రహ్మానందరెడ్డి, శ్రీకాళిహస్తి ఎమ్మెల్యే బియ్యం మధుసూధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాష, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డిలు ధర్మారెడ్డిని పరామర్శించి శ్రధ్దాంజలి ఘటించారు. సెంట్రల్ యూత్ ఆఫైర్స్ అండ్ స్పోర్ప్ శాఖ మంత్రి విష్ణువర్ధన్‌రెడ్డి, అనంతపురం ఎస్పీ పక్కిరప్ప, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపాటి హనుమంతరావు, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ ఎస్ఎస్ రావత్, భారత మాజీ క్రికెటర్ అజారుద్దీన్, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, జిల్లా పరిషత్ చైర్మెన్ పాపిరెడ్డి, కలెక్టర్ మనిజీర్ జిలాని, ఎస్పి రఘువీరారెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ప్రధాన సలహాదారుడు ఇరగమ్ తిరుపాల్‌రెడ్డి, వైద్యఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తిరుమల కృష్ణబాబులు చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా రాజ్యసభ్యుడు విజయసాయిరెడ్డి, డిజి ఆర్‌పి ఠాగూర్, తిరుమల తిరుపతి చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి, డిఐజి సెంథిల్ కుమార్, ఎక్సైజ్ శాఖ కమీషనర్ వాసుదేవరెడ్డి, ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ కాపురామ చంద్రారెడ్డి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకాష్ ప్రవీణ్ కుమార్‌లు చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ధర్మారెడ్డిని ఓదార్చారు.



# మార్పును ఆహ్వానిద్దాం..!

"కొత్త సంవత్సరాన్ని సరికొత్తగా మార్చుకోవడం ప్రతి ఒక్కరి చేతుల్లోనే ఉంది. మంచి అలవాట్లతో జీవితాన్ని తీర్చి దిద్దుకుంటే విజయం తప్పక వరిస్తుంది. క్రమశిక్షణ అలవర్చుకుని రోజువారి దినచర్య ప్రారంభిస్తే ప్రతి క్షణం ఆనందదాయకమే.. నూతన సంవత్సరం 2023 ఆరంభం నేపధ్యంలో "కొత్తగా ఆలోచిద్దాం"..

- 2023లో కొత్తగా ఆలోచిద్దాం.. ప్రశాంతంగా వెళ్లిన పాత సంవత్సరం..
- న్యూ ఇయర్ వేడుకల్లో యువత.. విందు, వినోదాల కోసం ఏర్పాట్లు.. -మద్యం, మాంసాహారానికే ప్రాధాన్యత..

**కోసిగి, డిసెంబరు 31, ప్రభాతవార్త** నూతన సంవత్సర వేడుకలకు ప్రజలు సిద్ధమయ్యారు..పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన ఏడాదిని ఘనంగా స్వాగతించేలా విందులు, వినోద కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు.. మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి కేక్ కటింగులతో పాటు మిఠాయిలు పంచుకోనున్నారు. ఇప్పటికే మార్కెట్‌లో బేకరీలు, స్వీట్ షాపులు సందడిగా మారాయి.. వేడుకల్లో మద్యం, మాంసాహారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో భారీ ఎత్తున డబ్బు ఖర్చు చేస్తున్నారు. అయితే వేడుకలు ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలని, వినోదం విషాదంగా మారకుండా సంతోషంగా నిర్వహించుకోవాలని ఎస్పీ సిద్దార్థ కౌసల్ కోరుతున్నారు.. కాలగమనంలో మరో ఏడాది కలిసి పోయింది.. 2021-2022 సంవత్సరాలలో సంభవించిన కరోనా విపత్తును తలుచుకుంటూ రెండేళ్లు గడిచిపోయాయి.. ప్రస్తుతం జనవరి -1 (నేటి) నుంచి కొత్త సంవత్సరానికి అంకురార్పణ జరిగింది. ఇక నూతన సంవత్సరాన్ని అందంగా తీర్చి దిద్దుకోవడం మన చేతుల్లోనే ఉంది. ప్రణాళిక బద్ధంగా వ్యవహారించడం.. కార్యసిద్ధి కోసం అహర్నిశలు పాటుపడటం, ఓటమి ఎదురైనా నిరాశ, నిస్పృహలకు గురికాకుండా మరింత పట్టుదలతో ముందుకు సాగడమే విజయానికి నాంది అవుతుంది. కొత్త సంవత్సరంలో పాత అలవాట్లను విడినాడి, కొత్త లక్ష్యాలను నిర్ధేశించుకోవాలి. అందుకు తగ్గట్టుగా కార్యాచరణ రూపొందించుకోవాలి.. మరెందుకు ఆలస్యం.. ఇప్పటి నుంచే లక్ష్యం వైపు అడుగులు వేద్దాం..గమ్యం చేరే వరకు అలుపెరగకుండా పోరాడుదాం. కోటి ఆశలతో 2023కి స్వాగతం పలుకుతున్న జిల్లా ప్రజలకు ఏడాదంతా మంచి జరగాలని ఆశిస్తూ..విష్ యూ హ్యాపీ న్యూ ఇయర్..

**కొత్తగా ఆలోచించాలి:** వేగంతో వెళ్తున్న ప్రపంచాన్ని జ్ఞానంతో అందుకునే ప్రయత్నం చేయాలి..ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుండాలి. సమయం దొరికిన ప్రతిసారి ఓ కొత్త పుస్తకాన్ని చదివి కొత్త విషయాలు నేర్చుకోవాలి. కొత్త స్నేహితులను చేసుకోవాలి. చెట్లు పెంచడం, పరిశుభ్రంగా ఉంచడం తదితర స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టాలి. ఇలా ఎన్నో కొత్త అలవాట్లు నేర్చుకునేందుకు ఈ కొత్త సంవత్సరాన్ని వేదికగా చేసుకుందాం..సో బెస్ట్ ఆఫ్ లక్..

## రాష్ట్ర ప్రజలందరు..
# సుఖసంతోషంగా ఉండాలి

- రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జయరాం

**ఆలూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త :** 2023నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం ప్రభాతవార్తతో మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండ రైతన్నలు వేసిన పంటలకు మంచి దిగుబడి సాధించి రైతన్నలు లాభసాటిగా ఉండాలని మరియు అన్ని సామాజికవర్గాల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఉండాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే నూతన సంవత్సర వేడుకలకు తాను నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండనని కావున కార్యకర్తలు, నాయకులకు తెలిపారు.

**నేటి నుండి అవ్వతాతలకు పెరగనున్న పెన్షన్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్రలో చెప్పిన విధంగా అవ్వతాతలకు నేటి నుండి ఫించన్ రూ.2750లు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. గ్రామ వాలంటరీలు నూతనంగా ఎంపిక కాబడిన సచివాలయ కన్వీనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.





# నంద్యాలవైపు రాజకీయ నాయకుల చూపు..!



**నంద్యాల. డిసెంబరు 31, ప్రభాతవార్త:** ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉండగానే నంద్యాల జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. టిక్కెట్ల పంపిణి వ్యవహారం తెలకముందే జిల్లాలోని వైసీపీ, కాంగ్రెస్, టిడిపి నాయకుల మధ్య హోరాహోరి పోరు మొదలైంది. వైసీపీ అధినాయకత్వం ఎమ్మెల్యేల సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పనితీరు బాగుంటేనే ప్రజలతో మమేకమైన నాయకులకు సర్వేచేసి టిక్కెట్ ఇస్తామని తేల్చిచెప్పారు. 32 మంది ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేదని ఈసారి సమీక్ష సమావేశంలో మార్పురాకపోతే టిక్కెట్లు నో అని ఎమ్మెల్యేలకు ముఖంమీదే చెప్పేశారు. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో ఏవరి టిక్కెట్ గల్లంతు అవుతుందన్న అందోళనలో ఎమ్మెల్యేలు ఇంటింటికి తిరిగి గడప గడప కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రతిపక్షపార్టీ అయిన టిడిపిలో అంతర్మధనం చోటుచేసుకుంది. ఈసారి అధికారంలోకి రావడానికి వైసీపీ పార్టీపై వ్యతిరేకతను సొమ్ముచేసుకోవడానికి అదిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు ఇదేం ఖర్మ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఇంటింటికి తిరిగి అధికార పార్టీ పరిపాలన పనితీరును ఎండగడుతూ, టిడిపి నాయకులు ముందుకు సాగుతూ ప్రజల అభిమానం చూరగొనేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈసందర్భంలో జిల్లా కేంద్రమైన నంద్యాల్లో 7 నియోజకవర్గాల పరిధిలోని టిడిపి, వైసీపీ, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం విశేషం. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలోని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ నంద్యాల్లో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని అందరికి అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు సంసిద్దత వ్యక్తం చేస్తున్నానని శిల్పా సహోకార్‌పై, మెడికల్ కళాశాల భూములపై, నంద్యాల్లో జరిగిన కానిస్టేబుల్ సురేంద్ర హత్యపై, రైలుకిందపడి ఆత్మహత్యచేసుకున్న ముస్లీం కుటుంబం ఎదుర్కొన్న సమస్యలపై పలు అరోపణలు చేసి ప్రజలను అకట్టుకునే ప్రయత్నం చేశారు. ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి ఇటీవల నంద్యాల్లో కార్యాలయాన్ని ప్రారంభించారు. విలేఖరులతో మాట్లాడుతూ ఏపార్టీ టిక్కెటు ఇచ్చినా పోటీకి సిద్ధమని ఎంపీగా కావచ్చు, ఎమ్మెల్యేగా కావచ్చు, ఆళ్లగడ్డ, నంద్యాల కావ్వోచ్చు అంటూ ప్రకటించారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు పివి నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో ఎంపీ సీటును త్యాగం చేశానని ఆ సందర ్భంలో ప్రధాని నంద్యాలకు వరాల జల్లు ప్రకటించారని మీటర్ గేజ్‌ను బ్రాడ్‌గేజ్ చేశామని, కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి ఏర్పాటు చేశామని రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగు నీటిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దీంతో ప్రజలు నాకు పట్టం కట్టెందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. గంగుల ప్రతాపరెడ్డితో కార్యాలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, కడప జిల్లా మాజీ మంత్రి, రాజకీయ యోధుడు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి సమకాలికుడైన మైసూరారెడ్డి కూడ కలిసి రహస్య చర్చలు జరపడం విశేషం. నందికోట్కూరుకు చెందిన టిడిపి నాయకుడు 2019లో ఎంపీగా పోటీచేసిన మాండ్ర శివానందరెడ్డి నంద్యాల్లో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు. పాణ్యం ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇటీవల తన కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. దీంతో ఆయన చూపు కూడ నంద్యాల వైపు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. శ్రీశైలం నియోజకవర్గం మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి నంద్యాల్లో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలుసోంది. ఏదిఏమైనా నంద్యాల్లో రాజకీయం ఎలా మలుపుతిరుగుతుందోనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# ఉత్తుత్తి మాట ఉత్తపుత్రుడు..!

- చెత్తపై పన్ను వేసే చెత్తపుత్రుడవు..
- ముఖ్యమంత్రిపై మండిపడ్డ జనసేన ఇంచార్జ్ మల్లప్ప



**ఆదోని, డిసెంబరు 31, ప్రభాతవార్త :** మూడున్నరేళ్ల పాలనలో ఉత్తిమాటలు మాట్లాడి ఉత్త పుత్రుడిగా, చెత్తపై కూడా పన్ను వేయొచ్చని ప్రజలలో చెత్తపుత్రుడిగా పిలవబడే ఏకైక వ్యక్తి నువ్వేనంటు ముఖ్యమంత్రిపై జనసేన ఇంచార్జ్ మల్లప్ప మండిపడ్డారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్లప్ప మాట్లాడుతూ శుక్రవారం నర్సిపట్నంలో మెడికల్ కాలేజీ శంకుస్థాపనకు వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మూడున్నరేళ్లుగా చేసిన పాలనను, చేయవలసిన పనులను, రాజకీయ అంశాలను వదిలి మా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ని బాబు దత్తపుత్రుడంటూ మొన్న జరిగిన ఓ సభలో కూడా ఇంకా వ్యక్తిగతంగా ఈ రాష్ట్రం కాకపోతే మరో రాష్ట్రం, ఈ పెళ్లాం కాకపోతే మరోపెళ్లాం ఇతనే మన రాష్ట్రంలో ఓ దత్తపుత్రుడిగా చలమణి అవుతున్నాడంటూ ఆరోపణలు చేశాడన్నారు. అయ్యా జగన్‌రెడ్డి నువ్వు 16నెలలు చర్లపల్లి జైలులో ఉన్నప్పుడు అన్న వదిలిన బాణం నీ చెల్లిని పార్టీని తన భుజంపై వేసుకుని నీకు అధికారం వచ్చేవరకు పోరాడితే..? ఈరోజు తెలంగాణలో వైసిపి పార్టీ ఎందుకు పెట్టింది..? నీ తల్లి వైసిపి గౌరవ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి ఏ రాష్ట్రంలో రాజకీయం చేస్తుంది చెప్పు..? మీ బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో న్యాయం జరగలేదంటూ కేసు పక్కరాష్ట్రానికి బదిలీచేయండంటూ సొంత నీచెల్లే నీ ప్రభుత్వంపై మాట్లాడినా..? నీలో చలనం లేదా..అన్నారు. ఇలా వ్యక్తిగత రాజకీయంలోకి రావాలంటే మీ అందరి జాతకాలు, చరిత్రలో మాకు తెలుసు కానీ సంస్కారం అడ్డు వస్తుందన్నారు. నీకు దమ్ము..ధైర్యం..ఉంటే మా కళ్యాణ్ పెళ్లిళ్ల వల్ల మన రాష్ట్రానికి వచ్చిన నష్టం ఏంటో చూపించు ప్రభుత్వం మీదే కదా..ప్యాకేజీ తీసుకున్నట్టు దత్తపుత్రుడిగా నిరూపించాలన్నారు. మీ పాలనపై ఏది మాట్లాడినా మీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఆఖరికి నీతో సహా చివరకు వచ్చేది పెళ్ళిళ్ల విషయమేనా..అన్నారు. మా అధ్యక్షుడు మీ పార్టీ వైఫల్యాలను ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ రోజురోజుకు ప్రజల్లో దూసుకుపోతూ బలపడుతున్నాడని అత్యంత మెజారిటీగాంచిన కాపు సామాజికవర్గంలో చిచ్చు పెట్టాలని మీరు చేసే ప్రయత్నం బెడిసికొట్టేసరికి ఇలా వ్యక్తిగత ఆరోపణలను తెరలేపుతున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. తన సొంత కష్టార్జితాన్ని నీ ప్రభుత్వంలో మరణించిన కౌలురైతులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున 3వేల మందికి రూ.30కోట్లు ఇచ్చిన నాయకుడు మా అధ్యక్షుడు అని ఇలాంటి నాయకుడు దేశంలోనే ఎవరు లేరన్నారు. ఇలాంటి వ్యక్తిని దత్తపుత్రుడు అంటారా..? గతంలో ఆదోనిలో వర్చువల్ ద్వారా మెడికల్ కాలేజీ శంకుస్థాపన చేశావని 6నెలల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఆదోనికి వచ్చి డిగ్రీ కాలేజీ, బైపాస్, మాస్టర్ ప్లాన్, ఆటోనగర్ అంటూ అల్లిబిల్లి కోట్లు..కోట్లు..ఉత్తుత్తి మాటలు చెప్పి నేటివరకు ఒక ఇటుక కూడా పెట్టక ఉత్తపుత్రుడిగా నిలిచావన్నారు. వైఎస్ వారసుడికి ఒక్క అవకాశం ఇచ్చినందుకు చెత్తపై కూడా పన్ను వేసి ప్రజలలో చెత్తపుత్రుడిగా రాష్ట్రంలో పేరొందిన ఏకైక ప్రభుత్వం మీదేనంటూ ఎద్దేవ చేశారు. ఈ మూడున్నరేళ్లపైన మీ ప్రభుత్వ పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారన్నారు. ప్రజలకు అన్ని తెలుసు ఓటు అనే ఆయుధంతో ఈసారి మీకు బుద్ధి వచ్చేలా చేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో మిమ్మల్ని అధికారం నుండి గద్దెదించి రాష్ట్రంలో ఆదోనిలో జనసేన జెండా ఎగరేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఆదివారం నుండి మనం 2023లోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదోని నియోజకవర్గ ప్రజలు, జనసేన నాయకులు, కార్యకర్తలకు జనసేన పార్టీ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణువర్మ, మాలిశెట్టి, తిరుమలరెడ్డి, శ్యాం, ప్రకాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.















# అమిత్ షా సభను విజయవంతం చేయాలి.. : మురహరి రెడ్డి

**ఎమ్మిగనూరు ,డిసెంబర్31 ప్రభాతవార్త:** అమిత్ షా సభను విజయవంతం చేయాలని బిజేపి అసెంబ్లీ ఇంచార్జ్ కేఆర్.మురహరి రెడ్డి, జిల్లా అధ్యక్షులు పొలంకి రామస్వామిలు నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం స్వగృహం నందు బిజేపి ఎమ్మిగనూరు నియోజక వర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 8వ తేదిన కర్నూలుకి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా పాల్గోంటున్నారని, ఈసభకి ఎమ్మిగనూరు నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు



పాల్గోనాలన్నారు. అలాగే శక్తి కేంద్రం కమిటిలు, బూత్ కమిటీలు పూర్తి చేయాలన్నారు. అసెంబ్లీలో రాబోయే ఎన్నికల్లో మురహరి రెడ్డి విజయం కోసం పనిచేయాలని, దాని కోసం ఇప్పటి నుంచి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కిరణ్ కుమార్, బిఎల్ నారాయణ, వెంకటేష్, ఆఫ్రిద్, వీరభద్ర స్వామి, అయ్యప్ప రెడ్డి, రామాంజి, లోకేష్, ఓబులేసు, గురు, సురేంద్ర,రాము, రమేష్, భీమయ్య, నరసింహ, శ్రీపాద, నరహరి,కాళిదాసు తదితరులు పాల్గోన్నారు.

## ఎంపికైన వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేసిన మండల అభివృద్ధి అధికారి

**బండిఆత్మకూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మండలంలోని ఖాళీగా వున్న వాలంటరీ పోస్టులకు ఎంపికైన వాలంటిర్లు బండిఆత్మకూరు, రేణుక యల్లమ్మ, సింగవరం జగదీశ్వరాచారి, ఈర్నపాడు మయూరి, సోమయాజులపల్లె మల్లేశ్వరమ్మలకు మండల అభివృద్ధి అధికారి వాసుదేవగుప్తా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం శిక్షణ కార్యక్రమం నిర్వహించి వారు చేయాల్సిన విధుల గురించి, సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పరిపాలన అధికారి హనిఫ్‌ఖాన్, జూనియర్ అసిస్టెంటు కిరణ్, తదితరులు పాల్గొనా న్నరు.



## ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

**పత్తికొండ, డిసెంబర్31,ప్రభాతవార్త:** పత్తికొండ మండలంలోని గ్రామాల్లో ప్రజలు వలసలు వెళ్లకుండా ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దస్తగిరి, నరసింహ, రంగారెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలకు ఉపాధి కల్పించి తగినంత వేతనం ఇవ్వాలని వారు కోరారు. 2021లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని గ్రామాల్లో పనులు లేక కూలీలు వలసలు పోతున్నారని పని కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని వారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు నెలనెలా వేతనాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందనివారన్నారు. వేతనాలు ఇవ్వకపోతే కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొజ్జులు, ఈరన్న, లక్ష్మన్న, సీఐటీయు మండల అధ్యక్షులు కాశీవిశ్వనాథ్, గోపాల్, గంగన్న, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు సక్రమంగా వినియోగించుకోండి

**పత్తికొండ, డిసెంబర్31, ప్రభాతవార్త:** పత్తికొండ మండలం పరిధిలో ఉన్న దేవనబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయుడు, కొత్తపల్లి సత్యనారాయణలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలను మనబడి నాడు-నేడు కింద ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం కోసం విద్యార్థులకు ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వాలు విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గాంధీరెడ్డి, పాఠశాల స్థలదాత విశ్వనాథరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఈరన్న, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగేటి ప్రసాద్, లక్ష్మన్న, ఖలీల్, అనుసూయమ్మ, కదిరప్ప నాయక్, నాగరాజు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

ఫోటోరైటప్:31బిపిఎల్04: కేక్‌కట్ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు

**బనగానపల్లె, డిసెంబర్31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు 2023 నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. తెలుగుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రతాప్, కస్బా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్నలు విద్యార్థులతో కలిసి కేక్‌కట్‌చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. 2022వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు జి.ఓబుళరెడ్డి, ఏవిఎస్ శర్మ, షరీఫ్, శ్రావణి, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త:** బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి నియోకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బీసీ అభిమానులకు, ప్రజలకు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని ఆయన ఆకాక్షించారు. ఈ నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ వారి వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు.



## అయప్పస్వాములపై అనుచిత వ్యాఖ్యలు స్వాములు దర్నా



**కోవెలకుంట్ల, డిశంబరు 31, ప్రభాతవార్త :** అయప్పస్వాములపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బేరీ నరేష్‌పై కేసు నమోదు చేయాలంటు కోవెలకుంట్లలో అయప్పగురుస్వామి మురళీకృష్ణ నేతృత్వంలో దర్నా చేట్టారు, శనివారము సాయంత్రము కోవెలకుంట్ల పట్టణంలోని నాల్గు రోడ్ల కూడలి వద్ద అయప్పస్వాములు దర్నా, రాస్తారోకో చేసి చేపట్టారు, తెలంగాణాలో నరేష్ అనే వ్యక్తి గత బృందములో స్వాములను అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తు గురుస్వామి మురళీకృష్ణ నేతృత్వంలో దర్నా చేయడముతో పాటు రాస్తారోకో చేశారు అనంతరము స్థానిక సిఐ నారాయణరెడ్డికి వినతి పత్రము సమర్పించారు.



## నాడు-నేడు ద్వారా పాఠశాలలకు మహర్ధశ

– ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్



**ఆలూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త :** నాడు-నేడు ద్వారా పాఠశాలలకు సిఎం జగన్ మహర్ధశ కల్పించారని ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, ఎంపిపి కురువ శ్రీరాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని మొలగవల్లి, పెద్దహోతూరు గ్రామంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందచేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పెద్దపీత వేశారన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, వసతి దీవెన పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థుల మదిలో ముఖ్యమంత్రి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ జొహరాపురం లక్ష్మన్న, ఎంపిపి భర్త నాగవేణి శ్రీధర్, ఎంపిటిసి దేవరాజ్, కోఆప్షన్ సభ్యులు భాష, ఎంపిటిసి చిన్నయాదవ్, హెచ్‌ఎంసి చైర్మన్ ఉచ్చీరప్ప, రామాంజినేయులు, హెచ్‌ఎం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దేవనకొండ, డిసెంబరు 31, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని నేలతలమర్రి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. ఆ గ్రామానికి చెందిన మాదిగ ఒంటెల చంద్రన్న(40)అనే వ్యక్తి స్వగ్రామం నుండి సొంత పనినిమిత్తం ఉదయం బైక్‌పై దేవనకొండకు వస్తుండగా నేలతలమర్రి గ్రామ సమీపాన కుక్కలు అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అటువైపు వెళుతున్న ప్రయాణికులు జరిగిన సంఘటనను చూసి చికిత్స నిమిత్తం 108కు సమాచారం అందించి దేవనకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా మార్గమధ్యలోనే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ఒంటెల చంద్రన్న మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడికి భార్య రామేశ్వరి, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు వున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు దేవనకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.



## ఎమ్మెల్యే విఆర్ఏలపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**హాలహర్వి, డిసెంబరు 31, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే విఆర్ఏలపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం గ్రామ సేవకుల అధ్యక్షుడు సూరి అన్నారు. శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి నందవరం మండలం పులిచింత గ్రామంలో భూహక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే ఏపిలో విఆర్ఏలను తొలగిస్తే గ్రామాలకు పట్టిన పీడ వదులుతుందని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. తక్షణమే ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తలారి బసవరాజు, కోశాధికారి తలారి తిమ్మప్ప, ఎర్రిస్వామి, అంజి, గాది, మోహన్ తదితరులున్నారు.

## కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

– సెబ్ సిఐ వెంకట్

**ఆలూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త :** ఎవరైనా కర్ణాటక అ క్రమ మద్యం తరలిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని సెబ్ సిఐ వెంకట్ హెచ్చరించారు. శనివారం కర్నూలు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపిఎస్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ ఐపిఎస్ ఆదేశాల మేరకు బళ్లారి నుండి ఆదోనికి కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్న కెఎ51డి2141అను నంబరు గల వాహనాన్ని(కారు) శనివారం సెబ్ సిఐ వెంకట్ ఆదోని-ఆస్పరి వెళ్లే బైపాస్‌లో వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుకున్నామన్నారు. అందులో 1920మద్యం, ఒక కారును స్వాధీనం చేసుకుని హొస్పేటకు చెందిన నాగరాజు, బషీర్ అహ్మద్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కౌతాళం, డిశంబర్31, ప్రభాతవార్త ;** ఏపీటీఎఫ్ కౌతాళంశాఖ తరపున ఎంఈఓ ఆంజనేయులు, జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం శోభారాణి చేత ఏపీటీఎఫ్ నూతన డైరీ, నూతన క్యాలెండర్‌లను శనివారం విడుదల చేశారు. జీవో సంపుటి, వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శనరెడ్డి, మహాదేవ, రమణారెడ్డి, శేఖర్, సుబ్బారావు, సుధీర్గౌడ్, వీరకుమార్, త్రివేణి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాతం వాతవరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోండి

**పాములపాడు టౌన్, డిసెంబరు31, ప్రభాతవార్త :** ప్రశాతం వాతవరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ అశోక్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పాములపాడులో పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రహదారులపై సంబరాలు జరుపుకొనేందుకు అనుమతులు లేవన్నారు. నిబంధనలు అతిక్రమిసే్త చట్టరీత్యా చర్యలు తప్పవని మండల ప్రజలకు ఎస్ఐ సూచించారు.

## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి

**పాములపాడు రూరల్, డిసెంబరు31, ప్రభాతవార్త :** పంటల సాగులో తక్కువపెట్టుబడితో అధికదిగుబడులు సాధించాలని డి ఆర్‌సి ఏవో హేమలత అన్నారు. మండల పరిధిలోని బానకచర్ల గ్రామంలో వ్యవసాధికారులు శనివారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ పంటలో రసంపీల్చే పురుగుబెడదల నివారణకు ఒక లీటర్ నీటికి 5యంయల్ వేపనూనె, ఒకలీటరు నీటిలో టయామిత జిన్0.6ను ఉపయోగించి పిచుకారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఇవో మద్దిలేటి తదతరులు పాల్గొన్నారు.




## చదువులో విద్యార్థులకు పోటీతత్వం ఉండాలి

– బంటనహాల్ సర్పంచ్ సుశీలమ్మ



**చిప్పగిరి, డిసెంబరు 31, ప్రభాతవార్త :** ప్రతిఒక్క విద్యార్థి కూడా చదువులో రాణించాలంటే వారిలో వారికి పోటీతత్వం ఉండాలని అలా అయితే మంచి మార్కులతో రాణిస్తారని సర్పంచ్ సుశీలమ్మ, కుమారుడు సురేష్‌లు తెలిపారు. శనివారం మండల పరిధిలోని బంటనహాల్ గ్రామంలో హెచ్‌ఎం విజయరాజు ఆధ్వర్యంలో జగనన్న ఉచిత ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ సుశీలమ్మ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయులందరు కూడా విద్యార్థులకు ట్యాబ్‌ల పని విధానంపై అవగాహన కల్పించి పాఠశాలలో 13మంది విద్యార్థులకు ట్యాబ్‌లను అందచేశారు. గ్రామీణ విద్యార్థులు చదువుపై ప్రాధాన్యత పెంచితే మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ మల్లికార్జున, గ్రామపెద్దలు పరమేష్, గోపాల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెంచుగూడెంలో దుస్తుల పంపిణి



**కొత్తపల్లి(నందికొట్కూరు) డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం పురస్కారించుకొని సంఘమిత్ర సేవా సమితి నంద్యాల వారి ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలంలోని చెంచుగూడాలైన జానాలగూడెం, బలపాలలిప్ప, పాత మాడుగల, ఎర్రమఠం చెంచులకు చీరలు మరియు దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, నంద్యాల నగర సేవా ప్రముఖ సానిశ్రీనువాస్, ప్రముఖ శ్రీనువాస్, గోకవరం అవాస ప్రముఖ్ రామక్రిష్ణ, జానాల బిచ్చన్న, బలపాలతిప్ప విజయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'వైసీపీ పాలనతో ప్రజలు విసిగి పోయారు'



**కొలిమిగుండ్ల, డిసెంబరు 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలు వైసీపీ ప్రజా వ్యతిరేక పాలనతో విసిగి పోయారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి పెర్కొన్నారు. శనివారం మండలంలోని ఎర్రగుడి గ్రామంలో టిడిపి కార్యకర్తలు నిర్వహించిన 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో నంద్యాల రామేశ్వరరెడ్డి ముఖ్యథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. మరోవైపు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అని న్నంటా పెరిగిన ధరలు, పన్నులు కారణంగా ప్రజలు పీకల లోతు కష్టాల్లో మునిగి పోయారని నంద్యాల రామేశ్వరరెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడి టిడిపి నాయకులు రాజగోపాల్‌యాదవ్, ఆదినారాయణ, శివారెడ్డి, ఓబుల్‌రెడ్డి, వెంకటసురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరటి కోళ్లు పంపిణీ



**దేవనకొండ, డిసెంబరు 31, ప్రభాతవార్త :** వైఎస్సార్ క్రాంతి పథకం(వైకెపి) ఆధ్వర్యంలో శనివారం పొదుపు సంఘం సభ్యులకు మండలంలో 100యూనిట్ల పెరటి కోళ్లను జడ్‌పిటిసి కిట్టు, ఏపిఎం రమేష్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కొక్కరికి 11కోళ్లను ధర రూ.3150లు ప్రకారం ఒక్కొక్కరికి ఒక యూనిట్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎస్‌జి సభ్యులు మరియు గర్భవతులు, బాలింతలకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో పెరటి కోళ్లను పంపిణీ చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సహదేవ్, శ్రీరాములు, శ్రీనివాసులు, వెలుగు సిబ్బంది, విఓఏలు, ఎస్‌హెచ్‌జి మెంబర్స్ పాల్గొన్నారు.

## 'అయ్యప్పస్వామిని కించపరచిన వ్యక్తిని శిక్షించాలి'



**కొలిమిగుండ్ల, డిసెంబరు 31, ప్రభాతవార్త :** కలియుగ భక్తుల ఆరాధ్య దైవం, హరిహర సుతుడు శ్రీ శబరిమల అయ్యప్పస్వామిని దూషించి, జననం పట్ల కించపరుస్తూ మాట్లాడిన భైరి నరేష్‌ను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని కొలిమిగుండ్ల అయ్యప్ప భక్త కమిటి పేరం నందకిశోర్‌రెడ్డి, జయరామడుయాదవ్, చంద్రమౌళి గౌడుస్వామి, తదితరులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ చేరుకొని ఎస్ఐ రమేష్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామిని యావత్ హిందూ సమాజం ఎంతో భక్తి శ్రద్దలతో, నియమ నిష్టలతో ఆరాధిస్తుందని పెర్కొన్నారు. అయ్యప్పస్వామి చరిత్రపై, హిందూ దేవుళ్లపై ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి ఇలా కించపరుస్తూ మాట్లాడటం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు శివశంకర్‌రెడ్డి, నాగరాజు, రంగనాథ్, గోపాల్ రామ్మోహన్‌రెడ్డి, జయరాముడు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూఇయర్ వేడుకలు ఇళ్లలోనే ప్రశాంతంగా నిర్వహించాలి

– ఎస్ఐ విజయ్‌కుమార్

**హాలహర్వి, డిసెంబరు 31, ప్రభాతవార్త :** హాలహర్వి మండలంలోని ప్రజలు న్యూఇయర్ వేడుకలను ప్రశాంతంగా ఇళ్లలోనే నిర్వహించుకోవాలని ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి న్యూఇయర్ వేడుకలను తమ ఇళ్లలో వేడుకలు నిర్వహించుకోవాలని ప్రధాన రోడ్లపై కేకులు కట్ చేయడం, బాణసంచా పేల్చడం, వాహనాలు అతివేగంగా నడపడం, మద్యం సేవించడంలాంటి వాటికి పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కావున ప్రజలు న్యూఇయర్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులంటే జగన్‌రెడ్డికి, వైసీపీ నేతలకు అంత అలుసెందుకు

**కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగుల్ని సిఎం జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు చులకనభావంతో చూడడం బాధకరం. ఉద్యోగులంటే కనీసం గౌరవం ఇవ్వకపోగా వైసీపీ నేతలు అహంకారంతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విమర్శించారు. విఆర్వో, విఏఓలను తొలగిస్తే గ్రామాలకు పట్టిన పీడ పోతుందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడడం దుర్మార్గం అన్నారు. ఉద్యోగుల్ని కించపరిచేవిధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉద్యోగులపై కక్షసాధింపు దోరణి ప్రదర్శిస్తోంది. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దుచేస్తామన్న జగన్‌రెడ్డి మాట తప్పి మోసం చేశారు. ఉద్యోగులకు ప్రతినెలా సక్రమంగా జీతాలు ఇవ్వలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉంది. ఉద్యోగుల సమస్యలపై శాంతియుత పోరాటం చేస్తున్న ఉద్యోగుల్ని అక్రమ కేసులు, బెదిరింపులతో వేధిస్తున్నారు. ఉద్యోగులను కించపరిచేవిధంగా మాట్లాడిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో జేసి పూజలు



**మహానంది, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టరు నిశాంతి కుటుంబ సమేతంగా శనివారం వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆమెకు ఇఓ చంద్రశేఖరరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకారమండపంలో వేదపండితుల అశీర్వవచనం, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్య క్రమంలో తహాశీల్దార్ జనార్ధన్‌శెట్టి, వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, ఆలయ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఉద్యోగి పదవీ విరమణ



పదవీ విరమణ పొందిన రసూల్‌ను సన్మానించిన ఆలయ అధికారులు

**మహానంది, డిసెంబరు 31, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో విధులు నిర్వహిస్తు రసూల్ శనివారం పదవి విరమణ పొందారు. శ్రీశైల దేవస్థానం నుంచి ఇటీవల బదిలీపై వచ్చిన రసూల్ సుమారు 40 సంవత్సరాల పాటు విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి పదవి విరమణ సందర్భంగా దంపతులను సన్మానించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## కొత్తగా అలోచిద్దాం - ప్రజలకు మేలుచెద్దాం



ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి

**నంద్యాల, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజానీకం, నంద్యాల జిల్లా వాసులు కొత్తగా అలోచించి సాటి ప్రజలకు మేలుచేయాలనే తపనతో ఉండాలని ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. చాబోలు గ్రామరైతులకు అండగా ఉంటామని పంటలు పండించే పొలంలో పారిశ్రామిక రంగానికి ప్రభుత్వం ఎలా అనుతిస్తుందని దీనిపై జనవరి మొదటివారంలో హైకోర్టులో రిట్ వేసి రైతుల పక్షాన పోరాటం సాగిస్తామని రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా యావత్తు ప్రపంచం అల్లకల్లోలంగా మారింది. చాల ప్రాంతాల్లో లాక్‌డౌన్ కారణంగా చాల మంది ఇంటికే పరిమితం అయ్యారని రాబోయే రోజుల్లో కూడ కరోనాబారీన పడకుండా ప్రతిఒక్కరు నిబందనలు పాటించి ఆరోగ్యకరంగా ఉండాలని కోరారు. కరోనా కొత్తవేరియంట్ అయిన ఓమిక్రిమ్, డెల్మిక్రాన్ వంటి మహమ్మరీ నూతన సంవత్సరం కనుమరుగు కావాలని ,ప్రజలందరు సుఖంగా ఉండాలని ఆయన కోరారు. సమావేశంలో న్యాయవాది బాలస్వామితో పాటు మండ్ల గుర్రప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## హ్యాపీ న్యూఇయర్

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన మంత్రులు, కలెక్టర్

**కర్నూలు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని, ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.. గత ఏడాది కన్నా ఈ సంవత్సరం మెరుగైన జీవనాన్ని గడపడానికి ప్రజలందరికీ భగవంతుని దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని, నూతన సంవత్సరం లో ఉజ్వల భవిష్యత్తు పొందాలని వారు ఆకాంక్షించారు.

## క్రికెట్‌లో రాష్ట్రస్థాయికి ఎన్నికైన ముఖేష్‌కుమార్

**పత్తికొండ, డిసెంబరు 31, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థి ముఖేష్‌కుమార్ అండర్-19(ఎస్‌జిఎఫ్)క్రికెట్ లో రాష్ట్రస్థాయికి ఎన్నికైనట్లు కళాశాల యాజమాన్యం,ప్రిన్సిపల్ నాగేశ్వరరావు,వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డిలు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థి ముఖేష్ కుమార్‌ను శనివారం ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్,పిఈటి మక్తుంవలితో పాటు అద్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. దాని ద్వారా విద్యార్థులు శారీరకంగా,మానసికంగా మెరుగుపడతారని తెలిపారు. అనంతరం విద్యార్థికి మెడల్‌ను బహుకరించారు.

## దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు



**ఆస్పరి, డిసెంబరు 31, ప్రభాతవార్త :** శివుడు,అయ్యప్ప స్వామి,హిందూ దేవతల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని ఆస్పరి మండల హిందువులు,అయ్యప్ప భక్తులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో వారు మాట్లాడుతూ మనకు స్వేచ్ఛ హక్కు ఉన్నది వేరొకరి స్వేచ్ఛకు భంగం కలిగించడం కాదని ఇది ఎంతవరకు సమంజసమన్నారు. ఇలా మతవిద్వేషాలను రెచ్చగొట్టే బైరి నరేష్ అనే మూర్ఖులను కఠినంగా శిక్షించాలన్నారు. నువ్వు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకుని హిందువులను క్షమాభిక్ష వేడుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల హిందువులు,అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవితకు జగనన్న పునాది

### - వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న గుండం శేషిరెడ్డి,గుండం నాగేశ్వరరెడ్డి

**బనగానపల్లె, డిసెంబర్31, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు రంగాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరుచేసిన ట్యాబ్‌లను 92మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నయన్నారు. విద్యార్థులు చదువుల్లో కూడా సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఇందులో భాగంగానే విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డిజిటల్ చదువులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అమ్మఒడి ద్వారా పిల్లలకు పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేందుకు తదనుగుణంగా చదువుల్లో ముందుకు వెళ్లేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉచిత పుస్తకాలు,యూనిఫామ్, గోరుముద్ద ఇలా ఎన్నో సదుపాయాలు పేద పిల్లలకు కల్పిస్తుందన్నా రు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న సదుద్దేశ్యంతోనే ప్రభుత్వం సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెడుతుందని తెలిపారు. ఇందుకు బైజ్యూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఏ పోటీలకైనా విద్యార్థులను సంసిద్ధులను చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోని వారి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన పాఠశాల భవన నిర్మాణాన్ని గుండం శేషిరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి,ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున నాయక్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సేఫ్టి ప్రధాన లక్ష్యం : ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



**కర్నూలు క్రైమ్, డిసెంబర్, 31, ప్రభావార్త :** కర్నూలు సేఫ్ సిటి లక్ష్యంగా నేరాలను ఈ సంవత్సరం భారీగా తగ్గించామని కర్నూలు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కర్నూలు జిల్లా పోలీసు వార్షిక పనితీరు రిపోర్టు 2022 నేర గణంకాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 22 వేల పెండింగ్ కేసులు ఉండగా వాటిలో 19 వేల 652 కేసులను పరిష్కరించామన్నారు. జిల్లాలో దొంగతనం కేసుల్లో సైత్తం గత సంవత్సరం కన్నా తక్కువగా నమోదయాయని 507 కేసులు నమోదు కాగా 473 కేసులను చేధించి ప్రాపర్టీని రికవరీ చేశామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ నాటు సారా తయారిల పై మహిళాల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని అదుపు చేశామన్నారు. వాహనాల ఈ చలానాలను సైతం 99 శాతం వసూలు చేశామన్నారు. 2023 సంవత్సరంలో ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతల పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.

## 26 వాహనాలకు వేలం.. సెబ్ సిఐ జయరాం నాయుడు



**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్31 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు సెబ్ స్టేషన్ పరిధిలోని ఆక్రమ మద్యం రవాణలో సెబ్ అధికారులకు పట్టుబడిన 26 వాహనాలను శనివారం వేలం నిర్వహించినట్లు సెబ్ సిఐ జయరాం నాయుడు తెలిపారు. ఈ వాహనాల వేలంను జిల్లా జాయింట్ డైరెక్టర్ కృష్ణకాంత్ పటిల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సెబ్ స్టేషన్ నందు దాదాపు 26 వాహనాలకు ప్రభుత్వ అధికారులు నిర్ణయించిన ధరకు వాహనాలను సెబ్ సూపరిటెండెంట్ శ్రీధర్‌రావు అధ్వర్యంలో వేలం వేయడం జరిగింది. ఇందులో నిర్ణత ధర రూ.2,55,500 కాగా , వేలం పాడిన మొత్తం ధర రూ.4,86,500, జీఎస్టీ ధర రూ.87,570, మొత్తం రూ.5,74,070 వేలం దారుల నుండి వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సెబ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి

**బేతంచెర్ల, డిసెంబర్31, ప్రభాతవార్త:** హిందువుల ఆరాధ్యదైవమైన అయ్యప్పస్వామిని నాస్తికత్వం పేరుతో అవమానపరిచిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని భజరంగదళ్,విశ్వహిందూపరిషత్,అయ్యప్ప మాలాధారులు శనివారం డిమాండ్ చేశారు. స్తానిక అయ్యప్పస్వామి ఆలయంనుండి అయ్యప్పస్వామి మాలాధారులు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం,పోలీస్‌స్టేషన్లకు వెళ్లి నరేష్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాస్తికత్వం పేరుతో హిందువులలోని అనైక్యతను ఎత్తి చూపే విధంగా హిందు దేవుళ్ల పై అసభ్యంగా ప్రవర్తించడం శరమాములుగా మారిందని హిందువులందరూ ఐక్యమై మరో నరేష్ లాంటి వాడు నోరెత్తేందుకు భయపడేలా గర్జించాలని కోరారు. ఎంతో మంది మైనార్టీలు ఉన్నా భారతదేశంలో అధిక శాతంగా ఉన్న హిందువులు ఏ మతాన్ని విమర్శించడంలేదన్నారు. వంద మంది హిందు కుటుంబాల్లో ఒక ఇతర మత కుటుంబం ఉన్న హాయిగా జీవించగలదని 20 ఇతర మతాల కుటుంబాల్లో ఒక హిందు కుటుంబం ఉన్నా జీవించడం సాధ్యంకాదన్న విషయాన్ని ప్రతి హిందువు గుర్తించాలన్నారు. హిందు దేవుళ్లను కించపరిచే నరేష్‌తోపాటు ఇతర వ్యక్తులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు హిందువులు ఐక్యంకావాలని పిలుపునిచ్చారు. హిందుదేవుడైన అయ్యప్పను అవమానపరిచిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆయా కార్యక్రమాలలో భజరంగదళ్,విశ్వహిందుపరిషత్,అయ్యప్పస్వామి మాలాధారులు గౌరు ఉసేన్‌రెడ్డి,చంద్రమౌలీశ్వరరెడ్డి,గురుస్వాములు డక్కి చంద్రశేఖర్, పలువురు పట్టణ వాసులు,అయ్యప్పమాలాధారులు పాల్గొన్నారు.

## ఎస్టీయు డైరీ కాలమాని ఆవిష్కరణ

**కర్నూలు విద్య, డిసెంబరు 31, ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ చాంబర్‌లో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయు డైరీ, క్యాలెండరు, స్టిక్కర్‌లను జిల్లా పరిషత్ చైర్మన్ వై పాపిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయుప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్తన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయు కాలమని ఎంతో ఆకర్శణీయంగా ఉందని, డైరీ జిఓల పుస్తకం, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈసంవత్సరం పదవతరగతిలో నూటికి నూరుశాతం ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులందరు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ముదాసిర అహమ్మద్, సీనియర్ నాయకులు గోవిందు, నాగరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భూసర్వే సద్వినియోగం చేసుకోండి



**మద్దికెర, డిసెంబరు 31, ప్రభాతవార్త :** మండలంలో ఉన్న ప్రతిరైతు భూసర్వేను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ భూసర్వేలో సర్వేయర్లు,విఆర్ఓలు ఉదయం 9గంటల నుండి 2గంటల వరకు ముందురోజు మీకు సమాచారం అందించిన రైతుల పొలాల్లో అందుబాటులో ఉంటారన్నారు. వారికి మీ పొలం డాక్యుమెంట్లు ఫోటో సరిహద్దు గుర్తులను తెలియపరచాలన్నారు. భవిష్యత్తులో జరగబోయే రీసర్వేలో ఆన్‌లైన్‌లో డాక్యుమెంట్లు ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని ఏవైన సమస్యలుంటే అధికారులకు తెలియపరచాలన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**పత్తికొండ, డిసెంబరు 31, ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకలు యువత అల్లర్లు,గొడవలకు వెళ్లకుండ ప్రశాంతంగా జరుపుకోవాలని పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి శనివారం తెలిపారు. నేడు పోచిమిరెడ్డి సేవాదళ్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు 2023నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు,నాయకులు,కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మద్దిలేటిస్వామిలో ప్రారంభమైన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు



**బేతంచెర్ల, డిసెంబర్31, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి,శ్రీ మహాలక్ష్మిఅమ్మవారి పుణ్యక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంబమయ్యాయి. వేకువజాము నుండే స్వామిఅమ్మవార్లకు చైర్మన్ బి.సీతారామచంద్రుడు,ఈవో పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మద్దిలేటిస్వామి,వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపూజ ఇతర కార్యక్రమాలను నిర్వహించారు. సాయంకాలం అంకురార్పణ,కలశస్థాపన,దీక్షహోమములు,తీర్థప్రసాదాల వితరణ జరిగింది. సహస్ర దీపాలంకరణ మధ్య స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ స్వామివారిని శ్రీరామవతారంలో హనుమద్ వాహనం పై దేవస్థానం వీధుల గుండా ఉత్సవం నిర్వహించడం జరిగింది. రాత్రి భక్తుల కాలక్షేపర్థాం నిర్వహించిన రేలారే రేల భక్తులను ఆకట్టుకుంది.

## కోవెలకుంట్ల ఎస్టివో కు మూడెళ్ళు జైలు శిక్ష

**కర్నూలు క్రైమ్, డిసెంబర్, 31, ప్రభాతవార్త :-** ప్రభుత్వ ఉద్యోగులు నెల జీతం కాకుండా అత్యాశతో లంచం తీసుకుంటే శిక్ష తప్పదు అదని మరోకసారి రుజువయింది. కోవేలకుంట్ల మాజీ సబ్ ట్రెజరీ ఆఫీసర్ సద్రుద్దీన్ కు కర్నూలు ఎసిబి కోర్టు మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.25000 జరిమాన విధించింది. ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వదహించి రిటైర్డ్ అయిన బషిర్ అహ్మాద్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎస్టీవో అధికారులను సంప్రదించారు. అందులో గ్రాట్యూటి బిల్లు ప్రాసెస్ కోసం ఎస్టీవో సద్రుద్ధీన్ రూ.5000 లంచం డిమాండ్ చేశాడు. దింతో బషీర్ అహ్మాద్ ఎసిబి అధికారులను ఆశ్రదయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు స్పందించిన ఎసిబి అధికారులు చకచక్యంగా లంచం తీసుకుటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమేరకు సద్రుద్ధీన్ ను ఆరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సదరు కేసులో ఎసిబి అధికారులు సమర్పించిన సక్షాదారలను,ఇతర వివరాలతో కోర్టు సంతృంప్తి చెందింది. ఆ మేరకు నిందితుడుకు సద్రుద్ధీన్‌కు ఎసిబి కోర్టు 3 సం॥లరా జైలు శిక్ష తో పాటు రూ.25000 జరిమనా విధించింది. ఈ నేపథ్యంలో లంచం తీసుకుంటే శిక్ష తప్పదని ఎసిబి అధికారులు ఉద్యోగలకు తెలిపారు. ఆదే క్రమంలో లంచం అడిగితే 1400 అనే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## కౌన్సిల్‌లో ప్రజాసమస్యల గళం వినిపించే వారిని ఎన్నుకోవాలి

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల కోసం గళం విప్పే ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తినరసింహారెడ్డి విజయానికి ప్రతి సిపిఐ కార్యకర్త పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్‌ల అధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటంచేస్తున్న వామపక్ష పార్టీలు తమ అభ్యర్థుత్వాన్ని బలపరచాలని సూచించారు. బలహీనవర్గాలు, గిరిజన, దళితుల మైనార్టీ, యువజన విద్యార్థి సమస్యలపై మండలిలో ప్రశ్నించేవారికి మద్దతు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు అన్ని రకాల అవలక్షణాలున్నాయని ఏ వ్యవస్థపై ఆయనకు నమ్మకం, గౌరవం లేదని ఆరోపించారు. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు, టీచరు ఓటరు పోతుల నాగరాజును, కత్తి నరసింహారెడ్డికి మొదట ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. సమావేశంలో సుంకయ్య, రాధకృష్ణ, మోట రాముడు, శ్రీనివాసులు, భాస్కర్, ధనుంజయుడు, శివయ్య, సంజీవులు, శ్రీనివాసులు, సోమన్న, ప్రతాప్, ఎర్రిస్వామి, సురేష్ తదితరలు పాల్గొన్నారు.

## జీఓ 53ను రద్దు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**మద్దికెర, డిసెంబరు 31, ప్రభాతవార్త :** మాలమహానాడు నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి జీఓనంబర్ 53ను రద్దు పరిచేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని శనివారం వినతిపత్రం అందచేశారు. మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదాసి కురువ అను తెగకు ఎస్‌సి దృవీకరణ పత్రం జారీ చేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మాదాసి కురువ అను తెగ మన ప్రాంతంలో చాలా అరుదుగా ఉన్నారన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి వివక్షకు గురవుతున్న వారిని ఎస్‌సి కులాల్లో పేర్కొన్నారు. కానీ దీనిని అదనుగా చేసుకుని ఎస్‌సి కులేతరులు తప్పుడు మార్గంలో ఎస్‌సి కుల దృవీకరణ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కావున తక్షణమే జీఓ 53ను రద్దు చేయాలన్నారు.

## టిడిపి కార్యకర్త మృతికి నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా

### -దహన సంస్కారాలకు రూ.10 వేలు అందజేత

### -పలువురిని పరామర్శించిన బుడ్డా



**బండిఆత్మకూరు. డిసెంబరు 31, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని పరమటూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త చేపల పుల్లయ్య గతవారం ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పరమటూరు గ్రామానికి చేరుకొని చేపల పుల్లయ్య భౌతికాయానికి నివాళ్లు అర్పించి దహన సంస్కారాలకు రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. తదనందరం సంతజూటూరు గ్రామంలో టిడిపి నాయకులు యలగల తిరుపాలు, యలగల యర్రన్న, బద్దెల పాపయ్య, బద్దెల వెంకటరమణ అనారోగ్యంతో బాధపడుతున్న నాయకులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు లాయర్ కృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, తెలుగుయువత అధ్యక్షులు బోధనం మల్లేశ్వర్‌రెడ్డి, సంతజూటూరు సర్పంచ్ యలగల రామచంద్రుడు, సాయిబాబారెడ్డి, శేఖర్, శేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, జగ్గారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, జాకీర్‌ఖాన్,తాటికొండ బుగ్గరాముడు, నామా తిరుపాలయ్య, చాంద్‌బాష, అన్నెపోగు సుబ్బరాయుడు, ఎర్రన్న, టిడిపి నాయకులు కార్యర్తలు పాల్గొన్నారు.

## నేను కేసు కట్టనన్న ఎస్ఐ...

### -మనస్థాపానికి గురై పోలీస్‌స్టేషన్ ఎదుటే పురుగుమందుతో ఆత్మహత్యయత్నం



**నంద్యాల, డిసెంబరు 31, ప్రభాతవార్త:** స్థల వివాదంలో ఒకరిపై ఒకరు దాడిచేసుకున్న కేసులో న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన బాధితుడు కేసుకట్టనుపో అన్నందుకు మనస్థాపానికి గురైన పోలీస్‌స్టేషన్ ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన నంద్యాల జిల్లాలో గోస్పాడు పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. మండలంలోని జిల్లెల గ్రామానికి చెందిన వ్యక్తులకు, యాళ్లూరు గ్రామానికి చెందిన వ్యక్తుల మధ్య పంట పొలం విషయంలో దాడులు చేసుకున్నారు. ఈవిషయం గతంలో కోర్టులో ఉన్నట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లెల గ్రామానికి చెందిన బాధితుడు స్టేషన్‌కువెళ్లి న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌ను అశ్రయించాడు. ఎస్ఐ నీబుద్ధిపుట్టినవానికి చెప్పుకుపో అన్నట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పోలీస్‌స్టేషన్ ఎదుటే బాధితుడు పరుగుమందు తాగి ఆత్మహత్యయత్నం చేశారు. చికిత్స నిమిత్తం నంద్యాలప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈవిషయంపై ఎస్ఐ మల్లిఖార్జున్‌ను ఫోన్‌లో పలుమార్లు సంప్రదించినప్పటికి ఫోన్ లిఫ్ట్‌చేయకపోవడం విశేషం.

## కార్మికులే కార్పొరేషన్‌కు వెన్నెముక -మేయర్



**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** పారిశుద్ధ్య కార్మికులే మున్సిపల్ కార్పొరేషన్‌కు వెన్నెముక అని నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని నగర పాలక సంస్థ అధ్వర్యంలో నగర వ్యాప్తంగా పనిచేస్తున్న 1173 మంది పారిశుద్ధ్య కార్మికులకు శనివారం మిఠాయి బాక్సులకు పంపిణి చేశారు. అయా వార్డుల్లో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు నేతృత్వంలో స్థానిక కార్పొరేటర్లు కార్మికులకు మిఠాయి బాక్సులు అందజేశారు. మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డులోపనిచేస్తున్న 38 మంది కార్మికులకు మేయర్ బి వై రామయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో మిఠాయి బాక్సులను పంపిణి చేశారు. నగర పాలక ఉన్నతాధికారులకు, కార్పొరేటర్లకు సిబ్బంది ద్వారా చిరు కానుకలను పంపిణి చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది కార్మికులను కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అందుకే విజయాలు వచ్చినా, పండుగలు వచ్చినా వారితే కలిసే జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ గోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, నాయకులు కుమార్‌రెడ్డి, శివరాం, మాదాసు నాగరాజు, డిష్ అనిల్, లక్ష్మీపతి, శ్రీను, కర్నాటి పుల్లారెడ్డి, శానిటేషన్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## భూహక్కు పత్రాలను పంపిణీ

**మంత్రాలయం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని అర్హులైన అబ్దిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన భూహక్కు పత్రాలను వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి శనివారం పంపిణీ చేశారు. స్థానిక దుర్గారమణ కళ్యాణ మండపంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని కౌతాళం మండలానికి 1213 మంది,కోసిగి 2126,పెద్దకడబూరు 2126,మంత్రాలయం 604 మందికి మొత్తం 4718 మంది లబ్దిదారులకు భూహక్కు పత్రాలను అందించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పత్రాల నులబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య, కురువ మల్లికార్జున,ఉప సర్పంచ్ పరమేష్,మంత్రాలయం, కోసిగి,పెద్ద కడబూరు,కౌతాళం తహశిల్దార్లు చంద్రశేఖర్,రుద్రగౌడ్,వీరేంద్రగౌడ్,డిటిరాఘవేంద్ర పాల్గొన్నారు.

## బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి



**ఆదోని, డిసెంబరు 31, ప్రభాతవార్త :** తెలంగాణ కోడంగల్‌లో ఓ సభలో శివుడిపై, మహావిష్ణువుపై,అయ్యప్పస్వామిపై ,అయ్యప్పమాల ధరించి దీక్ష చేస్తున్న వారిపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని ఆదోని అయ్యప్ప భక్తులు,హిందూ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఆదోని ఎస్‌కెడి కాలనీ అయ్యప్ప దేవాలయం నుండి 2టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భీమాస్ కూడలిలో మానవ హారం నిర్వహించి పాత్రికేయులతో వారు మాట్లాడుతూ కఠోన నియ మాలతో దీక్షలు స్వీకరించి అయ్యప్పస్వామిని ఆరాధ్య దేవుడిగా కొలిచే మా హిందువులను,హిందూ దేవుళ్లపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ మా మతాన్ని ప్రేమిస్తాం ..పరాయి మతాన్ని గౌరవిస్తాం..మా దేవుళ్ల జోలికొస్తే తాటతీస్తామని హెచ్చరించారు. బైరి నరేష్,రాజేష్‌లాంటి వారు దేశంలో చాలా మంది ఉన్నారని మతాల మధ్య చిచ్చురేపే ఇలాంటి నాస్తికుల వారి సభలకు ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వకూడదన్నారు. ఇలాంటి వ్యక్తులను దేశం నుండి బహిష్కరించాలని కేంద్రాన్ని కోరు తున్నామన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని బైరి నరేష్, రాజేష్‌లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. గురుస్వాములు,అయ్యప్ప మాలదారులు,హిందూ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ ప్రైమ్ స్కూల్‌లో ముందస్తు న్యూఇయర్ వేడుకలు

**ఆస్పరి, డిసెంబరు 31, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో నారాయణ ప్రైమ్ స్కూల్ నందు ముందస్తు న్యూఇయర్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయుల సమక్షంలో స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా నరేష్ ఆచారి మాట్లాడుతూ నూతన సంవత్సర రోజు,సంస్కృతి ఒక సంవత్సరం ముగింపు తరువాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుక అన్నారు. జనవరి 1న నూతన సంవత్సరం జరుపుకుంటామన్నారు. న్యూ ఇయర్‌గా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారన్నారు. అన్ని నూతన సంవత్సర వేడుకల సంస్కృతికి కొలమానం వార్షిక క్యాలెండర్లు అన్నారు. డైరెక్టర్ దీప్తి,అకాడమిక్ డీన్ సతీష్‌కుమార్,ఉపాధ్యాయులు అరుణ,జ్యోత్స్న,రేష్మా, రామ,శ్వేత,గౌసియ,గంగమ్మ, నారాయణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య ఎమ్మెల్యే ఆర్థర్ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యేకు మొక్కను అందజేస్తున్న నాయకులు

**నందికొట్కూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు అభిమానుల మధ్య ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ఈ సంధర్భంగా పలువురు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతు నిరంతర ప్రజా సంక్షేమం కోరే నాయకుడు ఇంకా ఉన్నత పదవులు పొందాలని పూల మొక్కలను, పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ జాకీర్‌హుస్సేన్, రిటైర్డ్ ఎస్పై జాన్, తమ్మడపల్లి విక్టర్‌బాబు, రహంతుల్లా, ముజీబ్, హిదయతుల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నియోకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు, కాటసాని అభిమానులకు, ప్రజలకు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని ఆయన ఆకాక్షించారు. ఈ నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు.

## చెట్టును డీకొట్టిన బైకు తీవ్రగాయాలపాలైన భార్యభర్తలు



**కోవెలకుంట్ల, డిశంబరు 31, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మండల పరిదిలోని గుల్లదుర్తి సమీపములో బైకు చెట్టును బలంగా డీ కొట్టడముతో బార్య భర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలోకి వెల్లితే ఉయ్యాలవాడ మండలం అర్జంబులదిన్నె గ్రామానికి చెందిన సురేంద్ర, పుష్పలత అనే దంపతులు స్వగ్రామం నుండి కోవెలకుంట్లకు బైకుపై వస్తుండగా గుల్లదుర్తి దాటిన తర్వాత బైకు అదుపు తప్పి చింత చెట్టును డీ కొట్టింది దీనితో బైకుపై ప్రయానిస్తున్న బార్య, భర్తలు సురేంద్ర, పుష్పలతకు తీ వ్ర గాయాలు కావడము జరిగింది. దీనితో వారిని 108అంబులెన్సుతో కోవెలకుంట్ల అసుపత్రికి తరలించగా వైద్యలు ఇద్దరికి కాల్లు విరిగి నట్లు నిర్ధారించారు.

## యాగంటిని దర్శించుకున్న తెలంగాణ అదనపు డీజీ



**బనగానపల్లెరూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి వారి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీ కొత్త కోట శ్రీనివాసరెడ్డి శనివారం దర్శించుకున్నారు. డీజీ శ్రీనివాసరెడ్డి ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యా దలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డీజీ శ్రీనివాసరెడ్డి శ్రీ ఉమామహేశ్వర్లకు అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అర్చకులు డీజీకి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, లోకనాథ్, దేవుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిటిడి ఇఓని పరామర్శించిన ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, డిసెంబర్31, ప్రభాతవార్త :** టిటిడి(తిరుమల తిరుపతి దేవస్థానం)ఇఓ ధర్మారెడ్డిని శనివారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పరామర్శించారు. ఇఓ కుమారుడు చంద్రమౌళీశ్వరరెడ్డి హఠాన్మరణం చెందడం బాధకర విషయమని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. జుపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో నిర్వహించిన వైకుంఠ సమారాధన కార్యక్రమంలో ఆమె పాల్గొని చంద్రమౌళీశ్వరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## మీ అందరి సహకారంతోనే జిల్లా బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు

**ఆదోనిటౌన్, డిశంబర్31, ప్రభాతవార్త ;** 2022 సంవత్సరంలో పోలీసుశాఖలో ఉత్తమ సేవలు అందించి జిల్లాలోనే నంబర్ వన్‌గా నిలిచి ఉత్తమ సేవా పురస్కారానికి ఆదోని వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సింహ్ ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు, జిల్లా ఎస్పీ సిద్ధార్థకౌశల్‌ల చేతుల మీదుగా సీఐ విక్రమ్‌సింహ్ రివార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ సీఐ విక్రమ్‌సింహ్ మాట్లాడుతూ ప్రజలు, పోలీసుసిబ్బంది సహకారంతోనే ఈ అవార్డు సాధ్యమయ్యిందన్నారు. మీ అందరి సహకారం మరువలేనిదని చెప్పారు. అవార్డు రావడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. క్రైమ్ ప్రాపర్టీ రికవరీలో ఉత్తమ సేవ పురస్కారానికి ఎంపికైన వన్‌టౌన్ మెడ్ కానిస్టేబుల్‌హాజీబాషాకు జిల్లా ఎస్పీ రివార్డు అందజేశారు.



# అందరి కృషి అభినందనీయం...

### ప్రతిబకనబరిణ పోలీసులకు అవార్డులు...

### అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం



**కర్నూలు క్రైమ్, డిసెంబర్, ప్రభాతవార్త :** కర్నూలు కలెక్టర్ పి కోటేశ్వర్‌రావు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ శ్రీనివాస్ రావు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ క్రైమ్ రేట్ తగ్గడానికి కృషి చేసిన పోలీసుల సేవలు భేష్ అని అభినందించి విధులలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు అవార్డులు అందజేసి జిల్లా ప్రజలకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కర్నూలు పోలీసు వార్షిక పనితీరు రిపోర్ట్ గురించి అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సిబ్బందిని ఎంకరేజ్ చేస్తే క్రైమ్ రేట్ తగ్గి బాధ్యత పెరుగుతుందన్నారు. మొబైల్ ఫోనులను రికవరీ చేయడంతో దొంగతనం చేస్తే పోలీసులు పట్టుకుంటారనే భయంతో కూడా క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉన్నామంటే పోలీసులేనని కష్టం వచ్చినప్పుడు కుడా గుర్తుగా వచ్చేది పోలీసులేనన్నారు. పోలీసుల సేవలను గుర్తిస్తామన్నారు. పోలీసులు 2022లో చాలా బాగా పని చేశారన్నారు. కష్టం మస్తనే దేవుడు పోలీసులు గుర్తుకు వస్తారన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు బాగా కృషి చేసి అందరి సహకారం అవసరమన్నారు కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ సరిగా ఉంటే కేసులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం కర్నూలు జ్యూడిషియరీ 7వ ర్యాంకులో ఉందన్నారు. వచ్చే సంవత్సరం 3 స్థానానికి తీసుకెళ్లే విధంగా అందరూ సహకరించాలన్నారు. కర్నూలు పోలీసు లోగో చాలా బాగా ఉందన్నారు. 2022 సంవత్సరంలో 22 వేలు ఉన్న పెండింగ్ కేసులను 2వేల 3 వందలకు తీసుకువచ్చామన్నారు. ఈ కేసులను తగ్గించడానికి న్యాయశాఖ సహకారం ఉందన్నారు. నాటుసారి పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జిల్లాలో నాటుసారా కాసే 57 గ్రామాలు ఉండేవన్నారు. ఈ సంవత్సరం కేవలం 4 గ్రామాలకు పరిమితం అయ్యే విధంగా తీసుకువచ్చామన్నారు. కలెక్టర్ ఉత్తర్వులతో 12 మంది పై పిడి యాక్ట్‌లు నమోదు చేశామన్నారు. మొబైల్ రికవరీకి ఇంతకు ముందు ఏలాంటి రెస్పాన్స్ ఉండేది కాదన్నారు. 3 నెలల్లోనే టెక్నికల్ టీం ఏర్పాటు చేసి 2500 మంది బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు పొందే విధంగా కృషి చేశామన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ పని తీరు కనబరచిన పోలీసులకు అవార్డులు అందజేశారు. బెస్ట్ పార్మెన్స్ అవార్డులు 12 మంది అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాస్ రావు డిఆర్ నాగేశ్వరరావు ఫోరెన్సిక్ విభాగం హెచ్ ఓడి డాక్టర సాయి సుధీర్ డిప్యూటి డైరెక్టర్ ప్రోసిక్యూషన్ అజకల్ తదిరుతులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో భీమనకట్టె మఠం పీఠాధిపతి

### - ఘనంగా స్వాగతం పలికిన పీఠాధిపతి

### - శ్రీమఠం అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలన



**మంత్రాలయం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై భీమనకట్టె మఠం పీఠాధిపతి శ్రీ రఘువరేంద్ర తీర్థులు శనివారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు స్వయంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ము ందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతితో కలిసి మూల రాములపూజచేశారు. సంస్థాన పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. శ్రీమఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల, మ్యూజియం, భోజనశాల తదితర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, పట్టు వస్త్రాలు, పరిమళ ప్రసాదం, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్లు వెంకటేష్ జోషి, ఎస్‌కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు ఉన్నారు.

# వైకాపా కార్యకర్తలే పార్టీకి వెన్నముక-పత్తికొండ ఎమ్మెల్యే



సచివాలయం కన్వీనర్లతో ప్రమాణం చేయిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో రాష్ట్ర వైకాపా కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి

**వెల్దుర్తి, డిసెంబర్31, ప్రభాతవార్త :** వైకాపా కార్యకర్తలే పార్టీకి వెన్నముక అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. స్థానిక లిమాస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమెతో పాటు రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గం పరిశీలకులు ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటివెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజానీకం సుఖసంతోషాలతో సంక్షేమపథకాలు పొందుతూ ఉండాలంటే మళ్లి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. సచివాలయం కన్ వ్వనర్లు, వాలంటీర్లు ప్రజలతో మమేకమై పార్టీని గ్రామస్థాయి నుంచి అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మన ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాల గురించి వారికి వివరించాలన్నారు. మన లక్ష్యం జగనన్న సారథ్యంలో వైకాపాకు రాబోవు ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టేలా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం వైకాపా సచివాలయం కన్వీనర్లతో ఎమ్మెల్యే శ్రీదేవి ప్రమాణం చేయించారు. ఒక్కో సచివాలయానికి ఒక మహిళ, ఇద్దరు పురుషులను ఎంపిక చేశారు. వెల్దుర్తి పట్టణానికి సంబంధించి సచివాలయం-1లో ఆవులభారతి, యం. అనిల్‌రెడ్డి, ఎస్. షేక్షావలి, సచివాలయం-2లో కె. నాగిరెడ్డి, కె. లక్ష్మీ. మహమ్మద్ ఆరిఫ్, సచివాలయం-3లో పి. లక్ష్మీ, యన్. రాజు, మౌలాలిలను ఎంపిక చేశారు. వీరితో పాటు రెండు మండలాల సచివాలయం కన్వీనర్లు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, పత్తికొండ నియోజకవర్గం పరిశీలకులు ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటివెంకటరామిరెడ్డి, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల జడ్పీటిసిలు దాదిపోగు సుంకన్న, కెఇ సుభాషిణి, బ్రహ్మగుండం మాజీ చైర్మెన్ బొమ్మనసుబ్బారెడ్డి, ప్రస్తుత చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, జిల్లానాయకులు ఆగస్టీన్, కలుగోట్ల జనార్థన్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి, రత్నాపల్లి రమణారెడ్డి, బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, వైఎస్ ఎంపిపి రంగడు, నాయకులు పట్టణ కార్యదర్శి వెంకటనాయుడు, అల్లుగుండు శ్రీరాంరెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్‌రెడ్డి, హఫీజ్ వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గడ్డివాము కోల్పోన రైతులకు రూ.20వేలు

# అర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే శిల్పా

- గడపగడపలో ప్రజలు ఎమ్మెల్యే శిల్పాను ఆనందంగా ఆహ్వానించారు.
- వీబీఆర్‌లో 9,50,000 చేవల పిల్లలను విడుదల చేసి ఎమ్మెల్యే శిల్పా
- వెలుగోడులోని నిర్మాణం చేపట్టిన జగనన్న కాలనీ ఎమ్మెల్యే పర్యటించారు.



లబ్దిదారులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

**వెలుగోడు, డిసెంబరు31, ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణంలోని సీపీనగర్‌లో శనివారం 71వరోజు కొనసాగిన గడపగడప కార్యక్రమంలో శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హత ప్రకారం సక్రమంగా అందుతున్నాయని ప్రతి గడపగడపలో ప్రజలకు అడుగుతూ, ప్రభుత్వ అందించిన సంక్షేమ ఫలాల వివరాలు తెలుపుతూ ముందుకు సాగారు. అలాగే జనవరినెల నుంచి రూ.2,500 ఉన్న ఫించన్ రూ.2,750 అందుతుందని ఫించన్‌దారులకు తెలుపుతూ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకంక్షలు తెలిపారు.. గత ప్రభుత్వంలో నూతన ఫించన్ రావాలంటే ఫించన్ తీసుకుంటున్న ఎవరైన మృతి చెందితే నూతన ఫించన్ మంజూరైందని అది కూడా రాజకీయ నాయకుల సిఫార్సు చేయాల్సి వచ్చేదన్నారు. దీంతో అర్హత ఉండి నిరుపేద వారు నష్టం చేకూరిందన్నారు. అదే వైకాపా ప్రభుత్వంలో అర్హత ఉంటే చాలు వారంటరీ వారి సంబందిత ధృవపత్రాలు సచివాలయంలో అప్లై చేసి ఎవరి సిఫార్సు లేకుండా ఫించన్ మంజూరు చేసి ఇంటి తెచ్చి ఇచ్చే విధానాన్ని నాంది పలికి దేశంలో ఏ ముఖ్యమంత్రి అందించని చరిత్రను సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దక్కిందన్నారు. ఇటీవల రేగడూగూడూరు గ్రామానికి చెందిన నలుగురు రైతుల గడ్డివాము ప్రమాదవశాత్తు కాలిపోయ్యాయని స్థానిక నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, నందిరెడ్డి గారి రామిరెడ్డిలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. దీంతో గడ్డివాములుకోల్పోయిన అల్ఫా, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, ప్రమోద్ నలుగురికి ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున రూ.20 వేల అర్థికసాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. అలాగే సీపీనగర్ చెందిన అంచె లక్ష్మీదేవి భర్త మూడు రోజుల క్రితం యాక్సిడెంట్ గురైన విషయం తెలుసుకొని అమెకు రూ.5వేలు అర్థిక సాయం అందించారు. సంక్రాంతి సందర్భంగా రేగడగూడూరు గ్రామంలో యువత నిర్వహిస్తున్న కబడీ పోటీల్లో గెలుపొంది విజేతకు మొదటి బహుమతి రూ.10వేలను ఎమ్మెల్యే శిల్పా నిర్వాహకులకు అందజేశారు. అనంతరం వెలుగోడు తెలుగుగంగ జలాశయంలో గంగమ్మ ఎమ్మెల్యే శిల్పా ప్రత్యేక పూజలు నిర్వహించి 9,50,000 చేప పిల్లలను జలాశయంలో వదిలారు. వెలుగోడులో వైకాపా ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తున్న జగనన్న కాలనీ అయన పర్యటించారు. అయా కార్యక్రమాల్లో వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, డైరెక్టర్ వెంకటరమణ, వైకాపా పట్టణ అధ్యక్షులు ఇలియాస్‌ఖాన్, వైకాపా ప్రధాన కార్యదర్శి రాంమోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు శంకర్‌నాయక్, చాంద్‌బాషా, నసురుద్దీన్, రాజేష్, షంషీర్‌అలి, షాదిఖానా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, అమీర్ అలి ఖాన్, లాయర్ అసీఫ్ అలి ఖాన్, లాయర్ రవికుమార్, రైతు సంఘం అధ్యక్షులు తెలుగు వెంకటరమణ, గోవర్ధన్, పులి సుబ్బారెడ్డి, వెల్దర్ ఖాదరవలి, వలి, ఫయాజ్ వైకాపా నాయకులు, కార్యకర్తలు, తెలుగు నాగరాజు, బన్నూరు సంజీవరెడ్డి, ఏపీ మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సూర్యనారాయణ, ఏసురత్నం, ఎంపీడీఓ అమానుల్లా, డీటీ శ్రీనివాసులు, అర్‌డబ్ల్యుఎస్ ఏఈ పక్కీరయ్య, ఏఈ రవీంద్రనాయక్, ఏఈఓ సునీతా, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, అయా సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నలుగురిపై పిడియాక్టు కేసు నమోదు



**నంద్యాల. డిసెంబరు 31, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో మరో నలుగురిపై పిడియాక్టు కేసు అమలుచేసినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి శనివారం విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. నేర ప్రవృత్తిని మార్చుకోకుండా ప్రవర్తిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజాశాంతికి భంగం కలిస్తు ప్రజా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై పిడియాక్టు నమోదుచేశారు. రౌడీయిజం, గుండా, రాబరి, డెకాయిటీ, బూట్‌లెగ్గర్ దాదులు, హత్యలు, ఆత్యాయత్నాలు, బెదిరింపు చర్యలు, దౌర్జాన్యాలుచేస్తు అలవాటుపడ్డ నేరస్థులుగా మారి క్రిమినల్ నేరాలు చేస్తున్న నలుగురిపై పిడియాక్టు కేసులు నమోదుచేసి కడప సెంట్రల్ జైలుకు తరలించారు. వీరిలో నంద్యాల పట్టణంలోని సాయిబాబానగర్‌కు చెందిన కల్లూరి వెంకటసాయి ఉరఫ్ సాయికుమార్, ఉరఫ్ సాయి, ఉరఫ్ కవ్వా, ఉరఫ్ కవ్వగాడు రౌడీషిట్ 132, ఇతనిపై నమోదు అయిన కేసుల్లో 13 క్రిమినల్ కేసులు ఉన్నాయి. వన్‌టౌన్‌లో 3, టూటౌన్‌లో 6, త్రీటౌన్‌లో 1, తాలూక స్టేషన్‌లో 2, పాణ్యం స్టేషన్‌లో 1 కేసు నమోదు అయ్యాయి. పట్టణంలోని బొమ్మలసత్రంకు చెందిన ఇస్లాం పేటలో ఉన్న షెక్ మాలిక్‌బాష, అలియాస్ చిన్నబాష, అలియాస్ చిన్న వుశేని రౌడీషిట్ నం.137గా ఉన్నారు. ఇతనిపై 8 క్రిమినల్‌కేసులున్నాయి. వన్‌టౌన్‌లో 1, టూటౌన్‌లో 5, తాలూకాలో 2 కేసులున్నాయి. పట్టణంలోని బొంతలవీధికి చెందిన దైవందిన్నె మౌలికిశోర్‌పై ఐదుకేసులున్నాయి. వన్‌టౌన్‌లో 2, టూటౌన్‌లో 2, పాణ్యం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దూదేకుల సుబాన్ రౌడీషిట్ నం.174పై ఉయ్యాలవాడ స్టేషన్‌లో కేసు నమోదుచేశారు. ఇతనిపై 5 కేసులున్నాయి. నంద్యాల వన్‌టౌన్‌లో 1, టూటౌన్‌లో 1, ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో 1, ఉయ్యాలవాడ పోలీస్‌స్టేషన్‌లో 2 కేసులునమోదు అయ్యాయి. ప్రభుత్వం నిషేదించిన నాటుసారాతో పాటు నిల్వ, సరఫరా, అక్రమ రవాణా వంటి వారిపై పలుమార్లు క్రిమినల్ కేసులు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినా వీరి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో జిల్లా కలెక్టరుకు ప్రతిపాదనలు పంపగా కలెక్టరు ఇచ్చిన అదేశాల మేరకు నలుగురిపై పిడియాక్టును అమలుచేశారు. వీరిని శనివారం కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఏవరైనా ప్రజాశాంతికి భంగం కలిగిస్తుచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వైకుంఠ ఏకాదశి పూజలు

### -జనవరి 2న జరిగే ముక్కోటి ఏకాదశి పూజలకు తరలిరండి

**వెల్దుర్తి, డిసెంబర్31, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సద్గురు సాయినాథ అయ్యప్పస్వామి దేవాలయంలో జనవరి2న వైకుంఠ ఏకాదశి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా శనివారం ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించారు. వైకుంఠ ఏకాదశి రోజున ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటి శ్రీధర్‌శర్మ అర్చకత్వమున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. స్వామి వారు ఉత్తర ద్వార దర్శనంతో భక్తులకు దర్శనమిస్తారన్నారు. సంఘసేవకుడు దాత ప్రశాంత్‌కుమార్ స్వామి వారి కళ్యాణంతో పాటు ఆలయానికి విద్యుత్‌దీపాలను వేయిస్తున్నారన్నారు. అనంతరం భక్తులకు అల్పాహారం, తీర్థప్రసాదాలు అందించం జరుగుతుందన్నారు. ఈ పూజలకు భక్తులు తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యార్లపాటి శ్రీధర్‌శర్మ, వి. యం. గోపినాథ్‌నాయుడు, చిరంజీవి, మధు తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్ వివాదస్పద వ్యాఖ్యాలపై భగ్గుమన్న అయ్యప్పస్వాములు



రోడ్డుపై బైఠాయించిన అయ్యప్ప స్వాములు

**నందికొట్కూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** శ్రీఅయ్యప్పస్వామిపై బైరి నరేష్ చేసిన వివాదస్పద వ్యాఖ్యాలపై అయ్యప్పస్వామి మాలధారులు మరియు భక్తులు భగ్గుమన్నారు. శనివారం ఉదయం పట్టణంలో స్వామియే శరణం అయ్యప్ప, జై భజరంగభళీ అనే నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించి కేజి రోడ్డుపై బైఠాయించి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని రాస్తారోకో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బైరి నరేష్ హిందువులను రెచ్చగొట్టేందుకు నీచంగా మాట్లాడడం దారుణమని, అతనిని వెంటనే అరెస్టు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బైరి నరేష్ ధిష్టిబొమ్మను ధగ్ధం చేశారు. దీంతో ఎక్కడి వాహానాలు అక్కడే నిలిచి పోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో పట్టణ సి. ఐ. విజయబాస్కర్ అయ్యప్పస్వాములతో మాట్లాడి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ నిర్వాహాకులు నారాయణస్వామి, జయరాం, అలువాల బాలయ్య, ఓంకారమయ్య, బి. శ్రీకాంత్, దేశెట్టి శ్రీనువాసులు, బాస్కర్‌రెడ్డి, క్రిష్ణమూర్తి, ఎబివిపి నాయకులు, అధిక సంఖ్యలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్యం తాండవిస్తోంది



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఆదోని రూరల్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** పట్టణంలో పారిశుద్ధ్యం తాండవిస్తోందని మున్సిపాలిటీ యాజమాన్యం సరిగా పనిచేయట్లేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంఠప్ప, వరి ్కంగ్ ప్రెసిడెంట్ దిలీప్‌దోకలు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి కుదుటపడే సమయాన ప్రస్తుతం దేశంలో కొత్త వేరియంట్ రావడంతో ఆందోళన మొదలైందన్నారు. కరోనా మహమ్మారి నుండి కాపాడుకునేందుకు పారిశుద్ధ్య పనులు తప్పనిసరి అన్నారు. మున్సిపాలిటీ, శానిటేషన్ అధికారులు ముందస్తుగా యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని వారు కోరారు. 1టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపాన చెత్తకుండి వద్ద రోజురోజుకు మరింత పరిశుద్ధత పెరిగిపోతోందని అక్కడ వేసే చెత్త చెదారం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని కరోనా బారిన పడకుండ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, సహాయ కార్యదర్శులు నిసార్ అహ్మద్, మద్దిలేటి, కోశాధికారి మాణిక్యరాజు, ఐఎన్‌టియుసి జయరాం, హుస్సేన్ భాషా, రాము పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ



వైద్యశాలను పరిశీస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

**నందికొట్కూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో అన్ని విభాగాలను తిరగి పరిశీలించారు. అనంతరం ఆయన డాక్టర్లతో మాట్లాడుతు వైద్యశాల చాల బాగుందని, డాక్టర్లు అంత సమయపాలన పాటిస్తు చికిత్స కొరకు వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలు అంధించాలని, డెలివరీలు కుటుంబ నియంత్రణలు ఆపరేషన్లపై ఆరా తీశారు. అయితే సర్జరీలు తప్పకుండా చేయాలని సూచించారు. వైద్యశాలలో ఎంత మంది పనిచేస్తున్నారు. ఇంకా ఖాళీలు ఉన్నాయా అని వైద్యాధికారి డాక్టర్. రాయుడును అడిగారు. దీంతో ఏడు మంది డాక్టర్స్, ఆరు మంది సిస్టర్స్‌గాను ఇద్దరే ఉన్నారని ఆయన తెలిపారు. మందులు తగినంత స్లాకు పెట్టుకొని మెరుగైన చికిత్సలు అంధించాలని సిబ్బంది ప్రిన్సిపల్ సెక్రటరీ సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్న ఆస్పత్రిని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్. వెంకటరమణ, ఉమ్మడి జిల్లా ఏపీవీవీపికో-ఆర్డినేటర్లు డా. రాంజినాయక్, జఫ్రుల్లా, సి. హెచ్. సి. డాక్టర్లు డా. ప్రసాద్, ప్రవీణ్, సునీల్, జక్కి, హెడ్‌నర్స్ భువనేశ్వరనీ, ఫార్మసీ క్రిష్ణమూర్తి, ల్యాబ్‌టెక్నిషియన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## హద్దుదాటి ప్రవర్తిస్తే ఉపేక్షించం

### నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**నంద్యాల క్రైం, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నూతన సంవత ్సర వేడుకల్లో హద్దుమీరి ప్రవర్తిస్తే ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు. కొత్త సంవత ్సర వేడుకల సందర ్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఇతరులుకు ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. 31 రాత్రి నంద్యాల జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిల్లో పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందన్నారు. యువకులకు వారి తల్లిదండ్రులు సత్‌ప్రవర్తనతో మెలగాలని సూచించారు. నూతన సంవత ్సర వేడుకలను నంద్యాల జిల్లాలో ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఘటనలకు తావులేకుండా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు అర్ధరాత్రి మద్యం షాపులు, హోటళ్లు, దుకాణాలు సమయాల్లోనే ఖచ్చితంగా మూసివేయాలని నియమ నిబంధనలు తూచతప్పకుండా పాటించాలని హెచ్చరించారు. రహదారులపై కేక్ కటింగ్‌లు చేయడం నిషేదమన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే చట్టబద్ధంగా లైసెన్స్‌లు తొలగిస్తామన్నారు. వాహనాలను అధిక శబ్దాలతో ఇతరులను ఇబ్బంది పెడితే అట్టివారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. బైక్‌రేస్‌లు, త్రీబుల్ రైడింగ్ చేయరాదని సూచించారు. మైనర్ల డ్రైవింగ్‌లో ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపినా వారి వాహనాలు సీజ్‌చేయబడతాయని తెలిపారు. ప్రజల భద్రతకు భంగం కలిగేలా ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో గుంపుగుంపుగా కేకలు వేస్తు దారిపొడుగునా తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవని జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 30 పోలీస్‌యాక్టు అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో నూతన సంవత ్సర వేడుకలు ప్రశాంతవాతావణంలో జరుపుకోవాలని కోరారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని అందరు పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు. జిల్లాలోని ప్రజలకు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తు శుభాకాంక్షలు ఎస్పీ తెలిపారు.